9552300009 వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు

కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపీ, కలెక్టర్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన 9552300009 వాట్సాప్ నంబర్ ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు సులభంగా పొందవచ్చని విశాఖ ఎంపీ శ్రీభరత్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని, సులభతర రీతిలో సేవలు పొందాలని సూచించారు. హాయ్ అని మెసేజ్ చేయటం ద్వారా ప్రజలు తమకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవచ్చున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ కు సంబంధించిన కరపత్రాన్ని గురువారం కలెక్టరేట్లో ఎమ్మెల్యే పల్లా, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించిన వారు ఈ మేరకు సూచనలు చేశారు.

ఆస్తి, ఖాళీ జాగా పన్నుల చెల్లింపుదారులకు సదవకాశం

కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులు, ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నుల వడ్డీ పై 50 శాతం రాయితీ 31/03/2025 తేదీతో ముగిసినప్పటికీ, ఆ నెలలో ప్రభుత్వ సెలవులు అధికంగా ఉన్నందున చాలా మంది తమ ఆస్తి పన్నుల చెల్లింపులను వినియోగించుకోలేనందున వారి కొరకు మరొక అవకాశాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నులపై 50 శాతం వడ్డీ రాయితీని 30/04/2025 వరకు చెల్లించుకునేందుకు పొడిగించిందని, ఈ సదవకాశాన్ని ఆస్తి, ఖాళీ జాగా పన్నుదారులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి అనగా 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఆస్తి, ఖాళీ జాగా పన్నులు ఏక మొత్తంలో 30/04/2025 లోగా చెల్లించిన యెడల ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీను ప్రభుత్వం కల్పించిందని కావున గృహ మరియు ఆస్తి పన్ను చెల్లింపు దారులు ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని కూడా వినియోగించుకోవాలని జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ తెలిపారు. నగర ప్రజల సౌకర్యం కొరకు ప్రతి వార్డు సచివాలయ పరిధిలోని ఇంటి యజమానులు వారి గృహం వద్దకు వచ్చే సచివాలయం కార్యదర్శిని సంప్రదించి ఆస్తి పన్ను బకాయిలను డెబిట్, క్రెడిట్ కార్డు, యూపీఐ ద్వారా చెల్లించవచ్చని లేదా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, అన్ని జోనల్ కార్యాలయాల సౌకర్యం కేంద్రాలలో గాని, ఐ.డి.బి.ఐ సిరిపురం, ఐ.సి.ఐ.సి.ఐ ద్వారకా నగర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధురవాడ, యాక్సిస్ బ్యాంక్ రామ్ నగర్ బ్రాంచీలలో చెల్లించవచ్చినని జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ తెలిపారు.

మహిళల రక్షణ, బలోపేతానికై కలిసికట్టుగా ...

కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర-విశాఖ క్రైమ్: రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాలలోని మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగానే 'కలిసికట్టు కార్యక్రమం' ప్రారంభించామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారం ఉదయం సిరిపురం విఎంఆర్డిఏ చిల్డ్రన్ ఎరీనాలో జరగనున్న 'పోక్సో, నిర్భయ ఎన్డీపీఎస్ చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమానికి అనిత ముఖ్య అతిథిగా విచ్చేసి కలిసికట్టు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ ప్రేమ అనే ముసుగులో యువత నష్టపోతున్నారని, ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారన్నారు. ఏయూలో చదవడం అనేది ప్రతిఒక్కరికి కళ అని, రాజకీయాలకు తావు లేకుండా ఏయూకి వీసీగా రాజశేఖర్ను నియమించారని ఆమె తెలిపారు. విశాఖలోనే కాకుండా రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో మహిళ రక్షణకు కలసికట్టుగా కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. అందుచేతనే మహిళ రక్షణకు కలిసికట్టుగా కార్యక్రమానికి విశాఖలో శ్రీకారం

చుట్టామన్నారు. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఆమె సూచించారు. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాలని నిరంతరం కష్టపడుతున్న తల్లిదండ్రులు కోసం ఒక్క క్షణం ఆలోచన చేయాలని యువతకు సూచించారు. ఫోక్సో కేసులలో 20 శాతం నిందితులు 18 సంవత్సరాలు లోపే వారే ఉంటున్నారని 80 శాతం మంది నిందితులు 23 సంవత్సరాలు లోపు వారే ఉంటున్నారని ఆమె వివరించారు. చట్టాల పైన అవగాహన ముఖ్యంగా యువత పెంచుకోవాలన్నారు. గంజాయి మత్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తుందని, మత్తు డ్రగ్స్ జోలికి వెళ్లి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని హెూం మంత్రి పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు.

25వ విశాఖ జిల్లా సిపిఐ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మల్కాపురం: భారత కమ్యూనిస్టు పార్టీ 25వ విశాఖ జిల్లా సిపిఐ మహాసభను జయప్రదం చేయండి అంటూ పార్టీ నాయకులు మల్కాపురం సీపీఐ కార్యాలయంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు మాట్లాడుతూ 1925లో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ రానున్న డిసెంబర్ 26 నాటికి వందేళ్ళు పూర్తి చేసుకోబోతున్న నేపథ్యంలో విశాఖపట్నం 25వ జిల్లా మహాసభలు మే 10, 11 తేదీలలో విశాఖ నగరం ఉత్తర నియోజకవర్గంలో నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు కంచరపాలెం మెట్ట నుండి ఓల్డ్ ఐటిఐ జంక్షన్ వరకు ప్రజాప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుంది. గత మూడుసంవత్సరకాలంలో పార్టీ నిర్వహించిన ఉద్యమాలను సమీక్షించుకొని రాబోయే మూడేళ్ల కాలానికి ఉద్యమ రూపకల్పన చేయడం జరుగుతుంది విశాఖ నగరంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని గాజువాక మరియు శ్రీహరిపురం మల్కాపురం కాకరలోవ ఏరియాలలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషి చేయాలని పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేద ప్రజలందరికీ పట్టణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు రెండు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని మరియు టిట్కో ఇల్లును పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించి ఎంపిక చేసిన లబ్దిదారులకు స్వాధీనం చేయాలని ఉత్తరాంధ్ర జిల్లాలో ఆరోగ్య ప్రదాయని కేజీహెచ్ కు ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి చేయడంతో పాటు విమ్స్ హాస్పటల్ కూడా కేజీతో సమానంగా అభివృద్ధి చేయాలని విశాఖ నగరం అభివృద్ధికి అత్యంత ప్రధానమైన ఐక్య సెక్టర్ను సరవేగం అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రశాంతమైన విశాఖ నగరంలో అసంగిక శక్తులు అరికట్టి గంజాయి ఇతర మాదకద్రవ్యాలు వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు నిర్వహిస్తాము సిపిఐ పార్టీ చేసే పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు గండి అప్పారావు మరియు ఎన్ వి త్రినాథ్ కే శ్రీనివాస్ మరియు డి గోపి టీ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ను సందర్శించిన మంత్రి డోలా..

విశాలాంధ్ర-పీఎం పాలెం: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, విశాఖ ఇన్చార్జ్ మంత్రి డా.డోల బాల వీరాంజనేయ స్వామి మధుర వాడ(ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ దరి)లో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహం-1 ను సందర్శించారు. హాస్టల్ స్థితిగతులను హాస్టల్ వార్డెన్లు బ్రహ్మానందం,ఎస్ రమేష్ ను అడిగి తెలుసు కున్నారు హాస్టల్లో వసతి సౌకర్యాలు పరిశీలించారు హాస్టల్ కు ఆనుకొని ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ విలు వైన భూములను అన్యా క్రాంతం అవ్వకుండా కంచె నిర్మాణం హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేస్తా మని హామీ ఇచ్చారు ఈ పర్యటనలో ఎమ్మెల్సీ వెపాడ చిరంజీవిరావు,ఆర్డీవో సంగీత్ మధుర్, అర్బన్ తాసిల్దార్ రమేష్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏఎస్ డబ్ల్యూ ఓ) జి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాద్రి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పెందుర్తి: ఉత్తరాంధ్ర తిరుపతి గా బాసిల్లుతోన్న పెందుర్తి వెంకటాద్రి క్షేత్రంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 88 రోజులకు గాను 4 లక్షల 82 వేల 589 నగదు, 98 గ్రాముల బంగారం, 9 కేజీలు వెండి వచ్చాయని పర్యవేక్షణ అధికారి పిఎస్ఎన్ మూర్తి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఈఓ నీలిమ, అర్చకులు మహార్తి శ్రీనివాసా చార్యులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని వ్యతిరేకించాల్సిందే...!

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : బిజెపి ఇటీవల పార్లమెంటులో ఒక బిల్లు తీసుకొచ్చిందని, దాని పేరు వక్ఫ్ బోర్డు చట్టం. దాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ అన్నారు. గురువారం వీజెఎఫ్ ప్రెస్క్లబ్లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ప్రధాని వాజ్ పేయ్, అద్వానీ చేయని చట్టం, అర్జెంటుగా చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రధాని మోడీని సూటిగా అడుగుతున్నానన్నారు. సుప్రీంకోర్టులో వక్ఫ్ బోర్డు ఆస్తులపై వాదనలు విన్న తర్వాత, భారత రాజ్యాంగం అంటే ఏమిటో కేంద్ర ప్రభుత్వానికి తెలియదనిపించిందన్నారు. తుషార్ మెహతా వాదనలు తుస్ అని ఎగిరిపోయింది! ముస్లీముల భూములతో మీకేం పని అని ప్రశ్నించారు. పార్లమెంట్ కమిటీ తెచ్చిన బిల్లు కాదు, జగదాంబిక పాల్ అనే ఒక ఆయన తెచ్చిన బిల్లు అని ఈ బిల్లు నిలబడదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి మామూలు వక్ఫ్బోర్డు చట్టాన్ని తీసుకొస్తామని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్యం అరుంధతీ నక్షత్రంలా తయారవుతోంది. పత్రికా స్వేచ్ఛ కూడా మెల్లమెల్లగా అరుంధతీ నక్షత్రం లా మారుతోందన్నారు. జర్నలిస్టులకు స్వేచ్ఛ కరువైందని, నిజాలను నిర్భయంగా రాయలేకపో తున్నారు. మీడియా సంస్థలు, యజమానులు వ్యాపారాలు చేసుకుంటున్నారని విమర్శించారు. దేశ రాజధాని నగరం నడిబొడ్డులో ఒక జడ్జి ఇంట్లో 500 కోట్లు రూపాయలు దొరికితే చిన్న కేసు కూడా పెట్టలేదేమని ప్రశ్నించారు. ఇడి, శిబిఐ కంటికి 500 కోట్లు నల్లధనం కనిపించలేదా అని నిలదీశారు. తాను ఇప్పుడు వర్గీకరణ జోలికి వెళ్ళను అంటూ.. మైన్స్ లో వర్గీకరణ కావాలి, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వర్గీకరణ తీసుకురావాలి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల్లో వర్గీకరణ జరగాలని డిమాండ్ చేశారు. సిఆర్డిఏ కాంట్రాక్టులో ఎస్సీలకు ప్రాధాన్యత కావాలన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీల పై పెట్టిన ఈడీ కేసులను ఖండిస్తున్నానన్నారు. ఇందిరా గాంధీ మనవడు, నెహ్రూ ముని మనవడు రాహుల్ గాంధీ పై కేసు కట్టడం తప్పన్నారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తగరపువలస ప్రధాన రహదారిపై సిపిఐ నిరసన

విశాలాంధ్ర-తగరపువలస: తగరపువలస మెయిన్ రోడ్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయలేదంటూ నిరసన తెలిపారు. గ్యాస్ బండపై ప్రజలపై భారం ఆదనంగా 50 రూపాయలు పెంచడం, ధరలు, టాక్సు ఇలా పెంచుకుంటూ పోవడం వల్ల సామాన్యుడు బతుకు భారం అవుతుందని ఏరియా సిపిఐ నాయకులు కాసూరు రాంబాబు తెలియజేశారు. ఉచిత గ్యాస్ బండ విడిపించుకున్న వినియోగదారులకు సకాలంలో డబ్బులు పడలేదని చాలామంది మా దృష్టికి తీసు కొచ్చి తెలియజేస్తున్నారని వెంటనే వాళ్ళకి సకాలంలో డబ్బులు పడేటట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. అలాగే ఎన్నికల వాగ్దానాలు ఇచ్చినటువంటి ఉచిత బస్సు ప్రయాణం ఉగాదికి అన్నది ఎంతవరకు ఎక్కడ కానరాలేదు మరి అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు అర్బన్ లోని రెండు సెంట్లు ఇండ్ల స్థలాలు అన్నారు ఇది కూడా ఎక్కడ కనిపించలేదు మరి అలాగే కొత్త పెన్షన్లు కొత్త రేషన్ కార్డులు ఇంకా వికలాంగులు, అనారోగ్య పెన్షన్లు చాలామంది ఎదురు చూస్తూ ఉన్నారు కానీ గవర్నమెంట్ ఇంతవరకు సచివా లయాలకి ఆదేశాలు పంపించలేదని అన్నారు. ఈ కార్యక్రమాలు త్వరగా చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమం లో భీమిలి ఏరియా సిపిఐ కౌన్సిల్ సభ్యులు ఆదినారాయణ, సత్యం ముత్యాలు, కార్యకర్తలు సూరిబాబు, గోవిందా రామకృష్ణ, అప్పారావు, రమేష్, లక్ష్మణరావు, సన్ని బాబు, కార్యకర్తలు పాల్గొని నిరసనలు తెలియజేశారు.

నాటక రంగానికి ఊపిరి పోయండి...

రంగస్థల కళాకారులు ఉప్పాడ అప్పారావు



విశాలాంధ్ర-ఆనందపురం: తెలుగు నాటక రంగానికి ప్రభుత్వ పెద్దలు జీవం పోయాలని ప్రఖ్యాత రంగస్థల కళాకారుడు ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉప్పాడ అప్పారావు తెలిపారు. తెలుగు నాటక రంగ దినోత్సవం పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలుగొందిన కళ నేటి ఆధునిక టెక్నాలజీ ప్రభావంతో మసకబారు తోందన్నారు. విజ్ఞానంతో పాటు వినోదాన్ని పంచే నాటక రంగాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. కళాకారులకు ఆర్థిక స్తోమత కల్పించే దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఉప్పాడ అప్పారావు పేర్కొన్నారు.

జీవీఎంసీ మేయర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం సమావేశంపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : ఏప్రిల్ 19న శనివారం జీవీఎంసీ మేయర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నిర్వహిస్తున్న కార్పొరేషన్ సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నియమించబడ్డ రో అధికారులు మరియు ఐడెంటిఫికేషన్ అధికారులకు తగు సూచనలపై విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం జీవీఎంసీ అధికారులతో జీవీఎంసీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఏప్రిల్ 19న జరుగబోవు జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నియమించబడిన రో అధికారులు మరియు ఐడెంటిఫికేషన్ అధికారులకు విశాఖ జిల్లా కలెక్టర్ సంబంధించిన సూచనలను చేశారు. కౌన్సిల్ సమావేశానికి హాజరవుతున్న ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డు మెంబర్లకు కౌన్సిల్ హాల్ ప్రాగణంలోనికి ప్రవేశించిన పిదప తమ తమ మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవలసినదిగా సూచించామని, ఎక్స్ అఫీషియో మెంబర్, వార్డ్ మెంబర్లతో పాటు ఇతరులను ఎవరిని కూడా కౌన్సిల్ హాల్ ప్రాంగణంలోనికి అనుమతించబడదని మరియు వార్డు మెంబర్లు తమ ఐడెంటి కార్డు తో హాజరు కాగలరని కోరడమైనదని కలెక్టర్ తెలిపారు.

జనసేన పార్టీలో చేరిన బెహరా...

ఆయనతో పాటు మరో 30 మంది చేరిక

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ మాజీ కార్పొరేటర్ బెహరా భాస్కరరావు జనసేన పార్టీ లో గురువారం మధ్యాహ్నం చేరారు. రాష్ట్ర మంత్రి, జనసేన పార్టీ కేంద్ర నాయకులు నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా బెహర భాస్కరరావు జనసేన పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బెహరా భాస్కరరావు తో పాటు మరో 30 మంది ముఖ్య నాయకులు జనసేన పార్టీలో చేరారు. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ అంగ ప్రశాంతి తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బెహరాతోపాటు అడవివరం సహకార సంఘం డైరెక్టర్లు గునిశెట్టి శ్రీనివాసరావు గేదెల మురళీకృష్ణ మాజీ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బురెడ్డి గోపి 91, 92 వార్డు నాయకులు ధవళ గోపాల్, బండారు శ్రీనివాసరావు, ఇ.వి. రమణ, షేక్ నాగూర్, పొట్నూరు శంకర్రావు, కంపర కోటీశ్వరరావు, బెహరా సత్యనారాయణ, గొంతిన నాగరాజు, ధర్మ, బలిరెడ్డి శ్రీను, మనోహర్, బల్లంకి వెంకట్రావు, బల్లంకి ప్రేమ్ కుమార్, సాలాపు రమణ, విశాకోటి ప్రకాష్, తెంటు రాము, అక్కిరెడ్డి నాగరాజు, అట్టా శంకర్, దాసరి శ్రీను, బత్తుల సన్యాసిరావు, సురేష్ తదితరులు ఉన్నారు.

ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

- హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 1035 ఫైన్

-ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు

విశాలాంధ్ర-అనందపురం: ద్విచక్ర వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వీటిపై ఎప్పటికప్పుడు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, హెల్మెంట్ ధరించని వాళ్లకి 1035/- రూపాయలు అపరాధ రుసుము విధించబడుతుందని, అలాగే మద్యం సేవించి వాహనాల నడుపుతూ పట్టుబడ్డ వారికి 10వేల రూపాయలు, మైనర్ డ్రైవింగ్ కు 5 వేలు రూపాయలు, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5 వేలు రూపాయలు వాటితో పాటు వాహనాలకు ఉన్నటువంటి పెండింగ్ చలానాలు తప్పనిసరిగా చెల్లించాలని వాటిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, నూతనంగా తీసుకొచ్చిన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించరాదని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రజలందరూ సహకరించాలని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పప్పల. పాపారావు తెలిపారు.

అత్యధిక మార్కులు సాధించిన ఎస్. రూపా తనూజ కు అభినందన

విశాలాంధ్ర -మల్కాపురం: సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సు సి.ఎస్.సి.కి చెందిన ఎస్. రూపా తనూజ ఇంటర్మీడియట్ లో 1000 మార్కులకు గాను 976 మార్కులను సాధించి కాలేజీ టాపర్ గా నిలిచిన సందర్భంగా ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి తనూజ ను , ఆమె తల్లిదండ్రులను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కాస్లిన్, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్ల ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సి.ఎస్.సి. గ్రూపుకు చెందిన అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొని ఆమెను అభినందించారు.

ఎస్సీ కాలనీ వాసులకు మంచినీటి బెడద

మంచినీటికై ఎంపీడీవో కార్యాలయం వద్ద బిందెలతో నిరసన

విశాలాంధ్ర-ఆనందపురం : ప్రభుత్వాలు మారినా ... అధికారులు మారినా లోడగలవానిపాలెం ఎస్సీ కాలనీ వాసులకు మంచినీటి కష్టాలు తీరలేదని గ్రామసుతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయంపై పలుమార్లు నాయకులకు, అధికారులకు చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఈ విషయంపై స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద తీవ్ర ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆనందపురం మండలం లోని లోడగల వాని పాలెం పంచాయితీ పరిధిలో మండల కాంప్లెక్స్ కు అతి సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీలో మంచినీటి కోసం దళితులు మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో కార్యాలయం సమీపంలో సుమారు 40 ఏళ్ల క్రితం ఎస్సీ కాలనీ ఏర్పడింది. ఈ కాలనీలో ప్రస్తుతం 150 కుటుంబాలు జీవనం గడుపుతున్నాయి. సుదూరంలో ఉన్న ట్యాంక్ నుండి వీధి చివరలో ఉన్న అరకొర పైపులతో మంచినీటిని అందిస్తున్నారు ప్రస్తుతం అవి కూడా మరమ్మతులు గురికావడంతో వారం రోజులుగా కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు ఈ కాలనీ మొత్తం దళిత కుటుంబాలతో నిండి ఉంది. మండల దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు సియాద్రి రాంబాబు దళిత సీనియర్ నాయకులు భాగం గోపాలరావు ఆధ్వర్యంలో దళిత మహిళలు ఖాళీ బిందెలతో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి తెలియజేసి ఎంపీడీవో జానకికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం ఏర్పడిన కాలనీలో మంచినీటితో పాటు సరైన మౌలిక వస్తు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాలనీలు మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేసి ఇంటింటికి మంచినీటి కొళాయిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మామిడి శివకుమార్, బోని సన్నిబాబు యాగాటి రామారావు మహిళలు ఎద్దు రాణి,నాగోతి నరసయ్యమ్మ, ఎద్దు పార్వతి పాల్గొన్నారు.

కెజిహెచ్ కి వైద్య పరికరాల వితరణ

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: కే.జీ.హెచ్ పిల్లల వైద్య విభాగం కు ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ , బజాజ్ ఎలాక్ట్రానిక్స్ వారు కలిసి సుమారు నాలుగు లక్షల రూపాయల విలువ కలిగిన నవజాతి శిశువుల వైద్య పరికరాలు కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానాంద్ ద్వారా అందజేసారు. ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్, తరపున, ఆంధ్రమెడికల్ కాలేజి పూర్వ విద్యార్థి ప్రముఖ నియొనాటలిజిస్ట్ సతీష్ మాట్లాడుతూ ఈ పరికరాలు నవజాత శిశువులకు ముఖ్యంగా వెంటిలేటర్ అవసరమైన శిశువులకు ఎంతో సహాయకారి గా ఉంటాయన్నారు. ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ కార్యదర్శి నటాష మాట్లాడుతూ కే.జీ.హెచ్ పిల్లల విభాగం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ పరికారాలు అందజేయడం జరిగిందన్నారు . కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఏడాది లో ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ వారు మన పిల్లల వార్డు విభాగానికి తొమ్మిది లక్షల రూపాయల పరికారాలు అంద జేసారని, ఈ పరిక రాలు ఎంతో విలువైనవి, అమూల్యమైనవనీ, వీటితో ఎన్నో శిశు మరణాలు నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భం గా ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ కు ముఖ్యంగా నటాషకు, డా సత్యవాణి కి ,బజాజ్ ఎలాక్ట్రానిక్స్ వారికి, డా: సతీష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ హెచ్ ఓ డీ డా బీ ఎస్ చక్రవర్తి , ప్రొఫెసర్ డా: రత్నకుమారి , అసోసియట్ ప్రొఫెసర్ డా సత్యకుమారి పాల్గొన్నారు.

NOTICE UNDER ORDER 21 RULE 54 OF CPC
IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
EP 89/2023 IN AA 362/2020

Between:
M/s. Shriram Transport Finance Company Limited., rep, by its G.P.A Holder M.Srinivasa Rao **...Dhr**

And:
1. Nadigatla Suresh Kumar
2. Gontina surya Kumari

..Jdr's

NOTICE TO JDR No. 2
Gontina Surya Kumari,
W/o. Srinivasa Rao, residing at Door No: 2-120, Jerripothulapalem, Chinthagatla, Pendurthi Mandal, Visakhapatnam-531035.
Take Notice that the above application filed by the above said applicant under ORDER 21 RULE 54 posted for your notice and appearance **on 28-04-2025 at 10.30 A.M** before the above said Honourable Court and if you want to contest the matter you may do so either in person or by a duly instructed pleader. If you fails to appear before the Honourable court at the above said date and time, the matter will be decided ex-parte in your absence.

BY ORDER OF
THE HONOURABLE COURT
THOTA MAHESWARA RAO
Advocate
Visakhapatnam. CELL: 9441517059

జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-తగరపువలస: భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ధర్నా చేశారు. ఈ ధర్నా ను ఉద్దేశించి మాట్లాడిన సిఐటియు నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని కనీస వేతనం అమలు చేయడం లేదని గత ప్రభుత్వం కార్మికులకు ఆఫ్కాస్ ప్రవేశపెట్టిందని ఇప్పటి ప్రభుత్వం దాన్ని రద్దు చేయాలని చూస్తుందని రద్దు నిర్ణయాన్ని విరమించాలని ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని కార్మికులకు జీవో నెంబర్ ఎంఎస్ 36 ప్రకారం కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఖాళీ పోస్టులలో కార్మికులు బిడ్డలకు ఆప్కోస్ ఉపాధి కల్పించాలని జీవీఎంసీ మినిట్ స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించి జీవీఎంసీలు పారిశుద్ధ మలేరియా చెత్త తరలించే ఎం ఎస్ ఎఫ్ డ్రైవర్లు నీటి సరఫరా యు జీడి కార్మికులు డేటా ఎంటర్ ఆపరేటర్లు నీ పర్మినెంట్ చేయాలని జనాభా ఆధారంగా సిబ్బందిని పెంచాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలుగా నిర్ణయించాలని అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని క్లాస్ ఫోర్ ఎంప్లాయ్ గా గుర్తించాలని తదితర డిమాండ్లతో జోనల్ కార్యాలయంలో ధర్నా జరిపారు. సమస్యలన్నీ పరిష్కారం చేయాలని లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్మికులురాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు. ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ అప్పలనాయుడు రవ్వ నర్సింగరావు జి సురేష్ ఎం చిన్న బాబు ఎం శ్రీను ఎర్న్ బాబు జగన్నాథం జీవీఎంసీ పారిశుద్ధ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ..

ఉత్సాహంగా...వివేకానంద పాఠశాల వార్షికోత్సవం

ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు

విశాలాంధ్ర-ఆనందపురం : ఆనందపురం మండలంలోని నీళ్లకుండీలు శ్రీ సాయి స్వామి వివేకానంద పాఠశాలలో 2వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఎంతో ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ ఎన్విరాన్మెంటల్ స్టడీస్ హెచ్ఓడి ప్రొఫెసర్ సాల్మన్ రాజు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ప్రత్యేక అతిథులుగా హుటగాలజీ డైరెక్టర్ ఎలిపి బంగ్రరాజు, విజయ భాను కోటి పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్స్ అతిథులను స్వాగతించి, పాఠశాల అభివృద్ధి, గత రెండేళ్లలో విద్యార్థులు సాధించిన విజయం గురించి వివరించారు. వేదికపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. నృత్యాలు, గీతాలు, నాటికలు, యోగాసన ప్రదర్శనలు అభిమానాన్ని పొందాయి. మార్షల్ ఆర్ట్స్, చిన్నారులు బైక్ పై చేసిన విన్యాసాలు పలువురు ఆకట్టుకున్నాయి. చిన్నారుల డ్రిల్, జాతీయ గీతాల ఆలాపన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ... విద్యారంగంలో పాఠశాల సాధిస్తున్న పురోగతి అభినందనీయం అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రదర్శనలను మెచ్చుకుంటూ, పాఠశాల పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, సామూహిక చింతనను పెంపొందించడమే ఈ వార్షికోత్సవాల ఉద్దేశమని ప్రధానోపాధ్యాయులు చెప్పారు. చివరగా, ఉపాధ్యాయుల సారధ్యంలో అన్నీ కార్యక్రమాలు అత్యంత సౌందర్యంగా నిర్వహించబడ్డాయి. వేడుకలు జాతీయ గీతంతో ముగిశాయి. ఈ వేడుకలు విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడంలో ఒక మైలురాయిగా నిలిచాయి.

రోబోటిక్స్ & ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించిన గీతం

విశాలాంధ్ర-విశాఖపట్నం: గీతం విశ్వవిద్యాలయం బెంగళూరు క్యాంపస్ లో రోబోటిక్స్ & ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించింది. సిరీనా టెక్నాలజీస్ చేత అత్యాధునిక ఆర్ అండ్ డి సెంటర్‌ను మొదటి కార్పొరేట్ భాగస్వామ్యంలో ఏర్పాటుచేసింది. సావ్యసాచి కె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాలిన్స్ ఏరోస్పేస్ వద్ద ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "భారతదేశం యొక్క ఇంజనీరింగ్ ప్రతిభకు గీతం వంటి వేదికలు అవసరమయ్యే వేదికలు విద్యా అభ్యాసకుల నుండి వాస్తవ ప్రపంచ ఆవిష్కర్తలకు ఎదగడానికి భవిష్యత్ ఏరోస్పేస్ మరియు ఏఐ పురోగతులకు ఇటువంటి కేంద్రాలు ఉత్ప్రేరకాలుగా ఉంటాయన్నారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎర్రోల్ డిసౌజా, "సైరెనా టెక్నాలజీస్‌తో మా సహకారం గీతం యొక్క అనువర్తిత, ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్‌పై నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. మేము విద్యార్థులు వాస్తవ ప్రపంచ ఆవిష్కరణలతో నిమగ్నమయ్యే పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తున్నామని, మరియు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలలో నాయకత్వం వహించడానికి అధికారం కలిగి ఉంటారన్నారు. ప్రో వైస్ ఛాన్సలర్ కెఎస్ఎస్ మాట్లాడుతూ "బెంగళూరు క్యాంపస్‌లోని మా మొదటి కార్పొరేట్ సహకారిగా సిరెనా టెక్నాలజీస్‌ను స్వాగతించడం మాకు గర్వకారణం. ఇది రాబోయే అనేక భాగస్వామ్యాలకు నాంది." గత సంవత్సరం ప్రారంభించిన, గిటమ్ యొక్క రోబోటిక్స్ %ఆ% ఏ ఐ ప్రోగ్రామ్ ఇప్పటికే దాని ఫార్వర్డ్-థింకింగ్, ఇంటర్ డిసిప్లినరీ పాఠ్యాంశాల కోసం దృష్టిని ఆకర్షించింది. కొత్తగా ప్రారంభించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మొదటి సంవత్సరం నుండి చివరి సెమిస్టర్ వరకు చేతుల మీదుగా అభ్యాసానికి తోడ్పడటానికి రూపొందించిన అధునాతన ప్రయోగశాలలను కలిగి ఉందని చెప్పారు.

పెందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ముక్క రామునాయుడు

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చిన్నముసిడివాడ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముక్క రామునాయుడు తిరిగి రెండోసారి నియమితులయ్యారు. అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న చేతులు మీదుగా నియమాకం పత్రాన్ని అందుకున్నట్లు రామునాయుడు మీడియా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తున్న తనకు జాతీయ కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆశీస్సులతో పెందుర్తి మండల పార్టీ అధ్యక్షుడిగా మరోసారి పదవి లభించడం ఆనందంగా ఉందని వెల్లడించారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులను ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. త్వరలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు రానున్నా యని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో మరోసారి పదవి అప్పగించిన పార్టీ నాయకులకు రామునాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

దంత సంరక్షణతోనే మంచి ఆరోగ్యం

పెందుర్తి సిహెచ్సి వైద్యురాలు డాక్టర్ అవంతి

విశాలాంధ్ర-పెందుర్తి: దంత సంరక్షణతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరూ నిత్యం రెండు పూటలా దంతాలను పరిశుభ్రం చేసుకోవాలని పెందుర్తి సి.హెచ్.సి.ఆసుపత్రి దంత వైద్యురాలు డాక్టర్ అవంతి సూచించారు. నోటి ఆరోగ్యం (ఓరల్ హెల్త్ డే) మాసోత్సవాలు సందర్భంగా ఆసుపత్రిలో రోగులు, సహాయకులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. దంత సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. నోరు పరిశుభ్రంగా ఉన్నప్పుడే శరీరంలో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయని, దంత సంరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ హెచ్ ఆర్.కే. దొర, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ బాబాసాహెబ్, డాక్టర్ దివ్య, డాక్టర్ స్నేహ, డాక్టర్ సుశ్రుత, స్టాఫ్ నర్స్ లిల్లీ గ్రేసీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ దుర్గాలమ్మ తల్లి మారువారం పండుగ

విశాలాంధ్ర-పెదగంట్యాడ: శ్రీ పెంటమాంబ ఆలయ సముదాయంలో కొలువైన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి మారు వారం పూజలు గురువారం ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా పెంటమాంబ ఆలయం కమిటీ సభ్యులు మాట్లాడుతు పెంటమాంబ మహోత్సవల్లో భాగంగా అమ్మవారి సోదరీమణులు పదకొండు మంది అమ్మవార్లకు ఘనంగా పూజలు జరిపిస్తామన్నారు. ఈ సంవత్సరం గ్రామ దేవతల పండుగలు ఘనంగా జరిగాయన్నారు. సంప్రదాయం ప్రకారం భక్తి శ్రద్ధలతో పండుగల్లో పాల్గొన్న భక్తులందరికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి రమణ రెడ్డి, గోందేశీ అప్పలరెడ్డి, యేల్లేటి శ్రీనివాసరావు, గంట్యాడ పైడిరాజు, మొల్లి రమణ, పిట్ట కుంచరావు, ముద్దుర్తి శ్రీరామ మూర్తి, దొడ్డి పెద్దలు కాకినాడ పెంటరావు, దొమ్మటి అప్పా రావు పాల అప్పలరెడ్డి, గోందేశీ సుమన్ రెడ్డి, మొల్లి అప్పలనాయుడు, జి రమణారెడ్డి, దల్లి రాజు, జె ఎ స్వామి, దూడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్కోడా కోడియాక్‌ను అగ్రస్థానంలో నిలిపిన స్కోడా ఆటో ఇండియా

విశాలాంధ్ర-విశాఖపట్నం: స్కోడా కైలాక్ శ్రేణి విజయవంతంగా ప్రారంభించిన తర్వాత, స్కోడా ఆటో ఇండియా ఇప్పుడు మరొక కొత్త కారును ప్రకటించింది. -లగ్జరీ 4 క్రాస్ ఫోర్ ఎస్‌యూవీ సరికొత్త తరం, కోడి యాక్‌ను ప్రారంభించడంతో. భారతదేశంలో, అంతర్జాతీ యంగా తన రెండవ తరంలోకి, బ్రాండ్ న్యూ కోడియాక్ లగ్జరీ, రిఫైన్మెంట్, ఆఫ్-రోడ్ సామర్థ్యం, ??ఆన్-రోడ్ డైనమిక్స్, ఏడు సీట్ల బహుముఖ ప్రజ్ఞ సిగ్నేచర్ బ్లెండ్‌తో భారతదేశానికి వచ్చిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా తెలిపారు. "మార్చిలో, కైలాక్ లాంచ్ ద్వారా కుషాక్, స్లావియా మద్దతుతో భారతదేశంలో మా అతిపెద్ద నెలవారీ అమ్మకాలను నమోదు చేశాం అన్నారు. ఈ సంవత్సరం తాము నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్న అనేక కొత్త రికార్డులలో ఇది ఒకటి అని చెప్పారు. మా ఉత్పత్తి వ్యూహానికి అనుగుణంగా, పరిశ్రమలో సంచల నాలకు దారి తీసేలా సరికొత్త కోడియాక్ లాంచ్ స్కోడా లగ్జరీ మరియు సాంకేతిక నైపుణ్యంతో రూపుదిద్దుకుంది. కోడియాక్ ఇప్పుడు ఆక్టేవియా మరియు సూపర్బ్ లాగా మాకు ఒక ముఖ్యమైన వారసత్వ పేరుగా ఎదిగిందన్నారు. కోడియాక్ నగర రోడ్లకు అల్టిమేట్ లగ్జరీ, నిర్వహణను అందిస్తుంది. వివిధ ప్రాంతాలకు తగిన సామర్థ్యాలను కూడా కలిగి ఉంది" అని అన్నారు.

నిధుల సేకరణకు ఐడిఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ బోర్డు ఆమోదం

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు ఈరోజు జరిగిన సమావేశంలో, గ్లోబల్ గ్రోత్ ఇన్వెస్టర్ వార్‌బర్గ్ పింకస్ ఎల్ఎల్ సి అనుబంధ సంస్థ అయిన కరెంట్ సీ ఇన్వెస్ట్‌మెంట్స్ బి .వి .కి సుమారు రూ. 4,876 కోట్ల విలువైన ఈక్విటీ క్యాపిటల్ (సిసిపిఎస్) ప్రిఫరెన్షియల్ ఇష్యూను, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడిఐఏ) యొక్క పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన ప్లాటినం ఇన్విక్టస్ బి 2025 ఆర్ఎస్ సి లిమిటెడ్‌కు సుమారు రూ. 2,624 కోట్లు విలువైన ఈక్విటీ క్యాపిటల్ (సిసిపిఎస్) ప్రిఫరెన్షియల్ ఇష్యూను జారీ చేయడానికి ఆమోదించింది. ప్రతిపాదిత ఇష్యూలు వాటాదారులు మరియు నియంత్రణ ఆమోదాలకు లోబడి ఉంటాయి. గత ఆరు సంవత్సరాలలో, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిన డిఎఫ్ఐ గా దాని వారసత్వం నుండి ఆధునిక, సాంకేతికత ఆధారిత, భారతదేశ వ్యాప్త సార్వత్రిక బ్యాంకుగా విజయవంతంగా పరివర్తన చెందింది. ఈ ప్రక్రియలో, భారతదేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకుగా అవతరించడానికి పంపిణీ, సాంకేతికత మరియు ప్రతిభలో గణనీయమైన రీతిలో పెట్టుబడులు పెట్టింది.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-ఆనందపురం : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 11 కెవి పెద్దిపాలెం ఫీడర్, ఆనందపురం విద్యుత్ లైన్లు మరమ్మత్తులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆనందపురం సుఖీభవ లేఔట్, పొడుగు పాలెం ఇండస్ట్రియల్ ఏరియా, ఏనుగులపాలెం, చందక, పొడుగు పాలెం, వెంకటాపురం, జగన్నాధపురం, గొట్టిపల్లి, కుసుల వాడ, తదితర ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆనందపురం విద్యుత్ ఏఈ మండల. అప్పలనాయుడు తెలిపారు.

అప్రిలియా టువోనో 457 ఆవిష్కరణ

విశాలాంధ్ర-విశాఖపట్నం: విశాఖపట్నం లోని ఓరా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం మార్కెట్ కోసం అప్రిలియా టువోనో 457ను విడుదల చేశారు. నోయెల్ లో రూపొందించబడిన మోడల్ అయిన ఆర్ ఎస్ 457తో తమ వినోద కోరికను అర్థం చేసుకోవడంలో మరియు అర్థం చేసుకోవడంలో అప్రిలియా నైపుణ్యానికి యువ మోటార్ సైకిలిస్టులు ఇప్పటికే తమ ప్రశంసలను ప్రదర్శించారు. ఈ అద్భుతమైన సాంకేతిక ఆధారం అప్రిలియా టువోనో 457 కోసం బిల్డింగ్ బ్లాక్ ను అందిస్తుంది. ఇది రోజువారీ రైడింగ్ మరియు విశ్రాంతి సమయ వినోదానికి అంకితం చేయబడిన నిజమైన నేకెడ్ బైక్ కొత్త రైడర్లకు ఆవిష్కరించబడింది. కొత్త అప్రిలియాకు అత్యాధునిక సాంకేతికత, గరిష్ట పనితీరు మరియు రోడ్డుపై ప్రదర్శించనుంది. ముఖ్య అతిథి పార్లమెంటు సభ్యుడు ఎం శ్రీ భరత్, గౌరవ అతిథి కె.ఎస్. భారత క్రికెటర్ భరత్, ప్రత్యేక ఆహ్వానితులు రెడ్ పబ్లికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చందు. తిప్పల, పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ ఎం. క్రాంతి కుమార్ మరియు ఓరా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి కృష్ణ కాంత్ , అద్దుమల్లి జానకిరామ్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు.